ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 28, 2026 | సంపుటి - 22 | సంచిక 209 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## బ్రేక్అప్ తరవాత రేప్ కేసులు కుదరవు

**తేల్చి చెప్పిన సుప్రీం ధర్మాసనం**

**న్యూఢిల్లీ, నినాదం:**

సహజీవనం తర్వాత అత్యాచారం కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. బ్రేక్`అప్ తర్వాత లైంగిక దాడి ఆరోపణలు వర్తించవని పేర్కొంది. పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం నేరం కిందకు రాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. పెళ్లి చేసుకోలేదని కక్షపూరితంగా కేసులు పెట్టడం సరికాదని ధర్మాసనం సూచించింది. తప్పుడు వాగ్దానం, విఫలమైన వాగ్దానాల మధ్య తేడాను గుర్తించాలని కేసు విచారణ సందర్భంగా పిటిషనర్‌కు తెలిపింది. ఈ మేరకు మహారాష్ట్ర న్యాయవాదిపై నమోదైన అత్యాచారం కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇద్దరి వ్యక్తుల బంధంలో ప్రారంభం నుంచీ మోసపూరిత ఉద్దేశం ఉంటేనే నేరం కిందకు వస్తుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

---

2

## పాక్‌పై విశ్వసనీయత లేదు

- చర్చలకు ఆ దేశం సరైన మధ్యవర్తి కాదు
- కరాచీ సమర్థతపై ఇరాన్ అధికారుల్లో అనుమానాలు



## ట్రంప్‌పై వ్యతిరేకతతోనే దాడి

- నోట్ ద్వారా ప్లాన్ వెల్లడించిన దాడి నిందితుడు
- అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటనలో
- అగ్రరాజ్య భద్రతపై ఉలిక్కి పడేలా చేసిన వ్యక్తి



6

యుఎఇకి ఇజ్రాయిల్

## ఐరన్ డోమ్

- ఇరాన్ దాడుల నుంచి రక్షణకు
- అమెరికా పత్రిక సంచలన కథనం



---

# మహిళా అభివృద్ధికి తెలంగాణ బ్రాండ్

## గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నాం

### ఆడపడుచుల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

- వారిని అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపాం
- అన్నిరంగాల్లో రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే
- మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు
- స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్
- స్పందన ద్వారా తక్షణమే బాధిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు..

**హైదరాబాద్,ఏప్రిల్ 27(నినాదం):**

అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.



వివరాలు 2

## బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు

**ఉద్యమంలో ఏది మాట్లాడినా చెల్లింది.. ఇప్పుడు నడవది..**

- కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటా
- ఆయన చావాలని నేనెప్పుడూ కోరుకోలేదు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణ తరవాతే చర్యలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్

## కవిత పార్టీ కుటుంబ గూడుపుఠాణి

**హైదరాబాద్, నినాదం:**

బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదని, ఉద్యమ సమయంలో అప్పుడు ఎలా మాట్లాడినా ప్రజలు సహించారని సీఎం రేవంత్ రెడి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చిట్ చాట్‌గా మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటు పైనా ఆయన స్పందించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే అని విమర్శించారు. వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆరఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి.

---



## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

- సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి
- పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు
- స్పీకర్, మండలి చైర్మన్‌తో సిఎం రేవంత్ సమీక్ష

2

ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్

## ప్రమాణస్వీకారం

- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా
- హాజరైన సిఎం రేవంత్, ప్రముఖులు





2

**హైదరాబాద్, నినాదం:**

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

---

రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీలో

## ఆ ముగ్గురి నియామకం చెల్లదు

- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిపై సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డికి ఫిర్యాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నినాదం):**

తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడారు.

►►తరువాయి 2లో..



5

## ర్యాంపు కోసం బిగ్ ఫైట్ ..?

- కలివేరులో ఇసుక ర్యాంపు కోసం పోట్లాట
- ఎంపీ వర్గానికే అధికారుల వత్తాసు
- మంకుపట్టు పడుతున్న ఎమ్మెల్యే వర్గం
- సొసైటీ రిజిస్ట్రేషన్ దక్కేదెవరికి...

**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక ర్యాంపులు లోకల్ ఎంపి, ఎమ్మెల్యేల నడుమ చిచ్చు పెడుతున్నాయి. చర్ల మండలంలో కలివేరుఇసుక ర్యాంపు ప్రజాప్రతినిధుల నడుమ ఆధిపత్య పోరుకి వేదిక అయింది. ఈ ఇసుక ర్యాంపు కోసం తెరపై ఓ ఎంపి, ఓ ఎమ్మెల్యే నువ్వా నేనా అన్నట్లుగా అధికారులతో పోట్లాడుతుంటే తెరవెనుక మాత్రం ఆ ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు రైజింగ్ కాంట్రాక్టర్స్ రూపంలో కొట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కలివేరు ఇసుక ర్యాంపు సొసైటీ రిజిస్ట్రేషన్ ఎంపి వర్గానికి దక్కుతుందా లేక ఎమ్మెల్యే వర్గమే సాధిస్తుందా అనేది పొలిటికల్ ఇంట్రెస్టుగా మారింది.

---



**బిఆర్ఎస్ అన్ని కమిటీలు రద్దు**

**కొత్త కమిటీలు నియమించాలని కెసిఆర్ ఆదేశం**

# తెలంగాణలో రైతుల పరిస్థితి దిగజారింది..

- ధాన్యం కొనే దిక్కు లేదు
- బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

2

**హైదరాబాద్,ఏప్రిల్ 27(నినాదం):**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదన్నారు.

---

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

- వీరంతా బిజెపిలో చేరినట్లుగా గుర్తించిన ఛైర్మన్
- రాజ్యసభలో 113 కు చేరిన బిజెపి సంఖ్యాబలం



వివరాలు 2



## కోర్టుపై నాకు నమ్మకం పోయింది

- అందుకే మీరు ఉన్నత వరకు హాజరు కాను
- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు , లేఖ విడుదల

## విజయం కన్నా వైఫల్యాలే పాఠాలు నేర్పుతాయి

- జీవితంలో కృషి, పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు
- ఆంధ్రా వర్సిటీ ప్రపంచప్రఖ్యాత వర్సిటీగా ఎదగాలి
- శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



2

---

## కాంగ్రెస్ అరాచక పాలన

- తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం
- అధ్వానంగా ధాన్యం కొనుగోళ్లు
- పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి
- ప్రజా సమస్యలపై ఉధృతంగా పోరాటం
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

## బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

- 29న రెండో విడత ఎన్నికలు
- బిజెపి అధికారంలోకి వస్తున్న మోదీ
- మళ్లీ సిఎం ప్రమాణానికి వస్తానంటూ వెల్లడి



# ర్యాంపు కోసం బిగ్ ఫైట్

**కలివేరులో ఇసుక ర్యాంపు కోసం పోట్లాట**
**ఎంపీ వర్గానికే అధికారుల వత్తాసు**
**మంకుపట్టు పడుతున్న ఎమ్మెల్యే వర్గం**
**సొసైటీ రిజిస్ట్రేషన్ దక్కేదెవరికి...**







**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక ర్యాంపులు లోకల్ ఎంపి, ఎమ్మెల్యేల నడుమ చిచ్చు పెడుతున్నాయి. చర్ల మండలంలో కలివేరు ఇసుక ర్యాంపు ప్రజాప్రతినిధుల నడుమ ఆధిపత్య పోరుకి వేదిక అయింది. ఈ ఇసుక ర్యాంపు కోసం తెరపై ఎంపి పోరిక బలరాం నాయక్ (మహబూబాబాద్), ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు (భద్రాచలం) నువ్వా నేనా అన్నట్లుగా అధికారులతో పోట్లాడుతుంటే తెరవెనుక మాత్రం ఆ ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు రైజింగ్ కాంట్రాక్టర్స్ రూపంలో కొట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కలివేరు ఇసుక ర్యాంపు సొసైటీ రిజిస్ట్రేషన్ ఎంపి వర్గానికి దక్కుతుందా లేక ఎమ్మెల్యే వర్గమే సాధిస్తుందా అనేది పొలిటికల్ ఇంట్రెస్టుగా మారింది. దీనిని బట్టి మన్యంలో అధికార పార్టీలో రాజకీయ సమీకరణాలు మారే సూచనలు కనిపిస్తున్నాయి

రెండు వర్గాలు ఇసుక ర్యాంపు కోసం వెనక్కి తగ్గకుండా పోరాడుతున్నాయి. దీంతో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ అధికారులు ఎటూ తేల్చలేక సాగదీస్తున్నారు. ఆలి లేదు.. శూలు లేదు కొడుకు పేరు కోటిలింగం అన్నట్లుగా ఇంకా సొసైటీ రిజిస్ట్రేషన్ కూడా కాని కలివేరు ఇసుక ర్యాంపు మాత్రం పంచాయతీ పరిధి గ్రామాల్లో చిచ్చు పెట్టి రగిలిస్తోందని చెప్పవచ్చు. ఆదిలోనే ఆటంకాలు ఎదుర్కొంటున్న కలివేరు ఇసుక ర్యాంపు అసలు ప్రారంభమవుతుందా.. తద్వారా గిరిజనులకు మేలు కలిగి గ్రామాలు (కుటుంబాలు) అభివృద్ధికి నోచుకుంటాయా అనేది ప్రశ్నార్థకమైంది.



**సొసైటీ కోసం ఎంపి... ఎమ్మెల్యేల పోటీ**

చర్ల మండలం కలివేరు గ్రామ పంచాయతీ పరిధిలోని గోదావరిలో 13 లక్షల క్యూబిక్ మీటర్ల క్వాంటిటీతో డీసిల్టేషన్ ఇసుక ర్యాంపుని జిల్లా అధికారులు మంజూరు చేశారు. ఈ ఇసుక ర్యాంపు నిర్వహణకి అవసరమైన సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం పంచాయతీ పరిధి గ్రామాల ఆదివాసి మహిళలు తొలుత నాలుగు బృందాలుగా విడిపోయి వేర్వేరు కమిటీలుగా ధరఖాస్తు చేశారు. ఇలా పోటీ పడితే సొసైటీ రిజిస్ట్రేషన్ అసాధ్యమని గ్రహించిన అప్పటి కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని గ్రూపుల మహిళలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ తర్వాత మూడు గ్రూపులు కలిసి శ్రీరామ గ్రూపుగాను, విభేదించిన వారు కనకదుర్గా గ్రూపుగా ఏర్పడి సొసైటీ కోసం మళ్ళీ వేర్వేరుగా ధరఖాస్తు చేశారు. శ్రీరామకి సపోర్టుగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కనకదుర్గాకి మద్దతుగా ఎంపి బలరాం నాయక్ నిలబడి ర్యాంపు కోసం బిగ్ ఫైట్ చేస్తున్నట్లు సమాచారం. ర్యాంపు నాకంటే నాకే అని ఈ ఇద్దరు ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగపై వత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక ర్యాంపు కోసం రెండు ప్రపోజల్స్ రావడంతో సొసైటీ రిజిస్ట్రేషన్‌కి చిక్కు వచ్చి పడింది. ఈ విషయమై డీసీవో ఆదేశాల మేరకు డిఎల్‌సివో విచారణ ప్రారంభించారు. శ్రీరామ గ్రూపులో ఉన్న కొందరు పెద్దిపల్లి రిజిస్టర్డ్ సొసైటీలో కూడా సభ్యులుగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు డిస్టబెన్స్ లేకుండా క్లియర్‌గా ఉన్న కనకదుర్గా గ్రూపుకే పర్మినెంట్ సొసైటీ రిజిస్ట్రేషన్ అర్హత ఉందనే అభిప్రాయానికి రావడంతో అది తెలిసిన శ్రీరామ గ్రూపు వారు తీవ్ర అభ్యంతరం చెప్పారు. తక్కువ మంది సభ్యులు ఉన్న కనకదుర్గా గ్రూపు కంటె మూడు గ్రూపులు కలిసి ఒక్క గ్రూపుగా ఏర్పడి ఎక్కువ మంది సభ్యులైన శ్రీరామకే రిజిస్ట్రేషన్ చేయాలని పట్టుపట్టారు. తమకు సభ్యుల వత్తిడి లేదా విమర్శల కంటె సొసైటీ నిబంధనలు ముఖ్యమని కోపరేటివ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇసుక ర్యాంపు సొసైటీ సాధనకు ఇలా ఇరు వర్గాల ఆదివాసీ మహిళలు చేస్తున్న పోరాటం కంటె వారి వెనుక ఉండి నడిపిస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్ల ప్రెస్టేజీ, వారికి వెన్నుదన్నుదా ఉన్న ఎంపి, ఎమ్మెల్యేల పవర్ ప్రెస్టేజీ కలివేరు ఇసుక ర్యాంపు వివాదాన్ని రావణకాష్టంగా రగిలిస్తోంది. రెండు వర్గాల వారు కలెక్టర్, డీసీవో ఆఫీసు ముందు సభ్యుల బల ప్రదర్శనలతో నిరసనల పర్వం పూర్తి చేశారు. కోపరేటివ్ శాఖ అధికారుల పరిస్థితి కరవమంటె కప్పకి వదలమంటె పాముకి కోపం అన్నట్లుగా తయారైంది. ఈ ర్యాంపు విషయమై చివరకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కూడా జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైనట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాకి కొత్తగా వచ్చిన కలెక్టర్ అంకిత్‌పై కూడా కలివేరు ఇసుక ర్యాంపు విషయమై ఎంపి, ఎమ్మెల్యేలు వత్తిడి పెంచినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కలివేరు ఇసుక ర్యాంపు సొసైటీ అధికారులకు తలనొప్పిగా తయారైంది. కలివేరు ఇసుక ర్యాంపు సొసైటీ రిజిస్ట్రేషన్ వివాదం నేటికి ఎటూ తేలకపోవడంతో ఎండాకాలంలో ర్యాంపు మొదలయ్యే సూచనలు కనిపించడం లేదు. కలివేరు ఇసుక ర్యాంపు సొసైటీ ఎవరికి దక్కుతుందనేది డిసివో నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఎవరి పైరవీలు వారు చేస్తూనే డిసివో నిర్ణయం కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఒకవేళ డీసీవో నిర్ణయం తమకి అనుకూలంగా రాకుంటే న్యాయం కోరుతూ కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధమౌతున్నారు. కలివేరు వివాదానికి అధికారులు సరైన ముగింపు ఇవ్వకపోతే మరికొన్ని ర్యాంపులకు ఈ తరహా గొడవలు పాకే అవకాశం లేకపోలేదు. కనుక జాప్యం చేయకుండా అధికారులు వెంటనే తగిన నిర్ణయం తీసుకొని పంచాయతీలో రగులుతున్న నిప్పుని ఆర్పి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి



## సీనియర్ న్యాయవాదిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### కోర్టు విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

**కోరుట్ల, ఏప్రిల్ 27 (నినాదం):**

సీనియర్ న్యాయవాది గంగుల సత్యార్థప్రకాశ్ పై దాడి హేమమైన చర్య అని న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఇట్టి విషయం ప్రజలు ఒక చర్చలు మారిందని తెలుపుతూ సోమవారం కోరుట్ల లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఒక సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం హేమమైన చర్యని న్యాయవ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యంగా పరిస్థితి ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి దాడి వెనుక ఎంతటి వారున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 24 శుక్రవారం రాత్రి ఆఫీస్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దాడి జరిగి మూడు రోజులు జరుగుతున్న పోలీసులు నిందితులను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని, నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బార్ అసోసియేషన్ పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ఒక సీనియర్ న్యాయవాదిపై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఇప్పటికైనా పోలీసులు నిందితులను త్వరగా అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి నిందితులను పట్టుకునే వరకు ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ పక్షాన కోరుట్ల సీఐ లక్ష్మి నారాయణ కు వినతి పత్రాన్ని అందజేస్తూ నిందితులను పట్టుకొని శిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కోరుట్ల న్యాయవాది ప్రకాష్ పై దాడిని నిరసిస్తూ సోమవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.






## జనాభా లెక్కల స్వీయ గణనకు సహకరించండి

### విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 27( నినాదం)**

జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు జిల్లా ప్రధాన జనగణన అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు(స్థానిక సంస్థలు)తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన గణనలో భాగంగా ప్రభుత్వం మొట్టమొదట స్వీయ గణనను నిర్ణయించిందన్నారు. ఎన్యుమరేటర్ల అవసరం లేకుండానే ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్ సైట్ లొ నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు స్వీయ గణనలో భాగస్వాములై జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలోనే మందుండేలా సహకరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అందరు తహసిల్దారులు, ఎంపిడిఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు అందరూ స్వీయ జనగణనలొ భాగస్వాములు కావాలన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సిపిఓ పాపయ్య, సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రజలకు నమ్మకం కల్పించాలి

### అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 27 (నినాదం) :**

జిల్లాలో పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఉన్నటువంటి పరిస్థితి పై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతోపాటు పెట్రోల్ బంక్ డీలర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు పెట్రోల్ బంక్ డీలర్లను ఎక్కువ మొత్తంలో కొద్దిమంది వినియోగదారులకు అమ్మకాలు జరపకుండా చూడాలని అదేవిధంగా అందరు వినియోగదారులు సాధారణ పద్ధతిలోని రోజువారి కొనుగోలు జరపాలని ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ప్రమాదాలకు కారణం కారాదని తెలుపుతూ, ఈ విషయాన్ని కంపెనీ ప్రతినిధులతో పాటు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు కూడా సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు పరిస్థితి కొంత మెరుగుపడాలంటే కంపెనీలు సరఫరా పెంచడంతో పాటు పెట్రోల్ బంకుల్లో ఒక్క వినియోగదారునికి అధిక మొత్తంలో అమ్మకాలు జరపడం ఆపాలని అదేవిధంగా వినియోగదారులు కూడా అనవసరంగా కొనుగోలు చేసి కృత్రిమ కొరతకు కారణం కారాదని ఆయన తెలిపారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులుగా సేల్స్ ఆఫీసర్లు మాట్లాడుతూ ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వలన కృత్రిమ కొరత ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు యజమానులు సమీక్షలో భాగంగా మాట్లాడుతూ ఆయిల్ కంపెనీలు కొంత సరఫరాను పెంచితే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.



## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం):**

విద్యార్థులు బాగా చదివిఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్. అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ (CCIs)ల్లో ఆశ్రయం పొందుతున్న 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు, హెల్త్ కార్డులు, ఆధార్ కార్డులు, సేవింగ్ బ్యాంక్ ఖాతా పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు సంరక్షణ సంస్థల్లో అందిస్తున్న సౌకర్యాలను బాలలు సద్వినియోగం చేసుకొని బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగం చేస్తున్నారా..? రాజకీయం చేస్తున్నారా..?

### అధికారిక కార్యక్రమంలో అనామకులు! వివాదాస్పదమవుతున్న వాసవి మాత జయంతి.. జివో ఏం చెప్పింది.. అధికారులు ఏం చేశారు..?

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 27 నినాదం**

రాష్ట్రవ్యాప్తంగా వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని కనుగుణంగా రాష్టంలోని అన్ని కలెక్టరేట్ లో వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో వాసవి మాత జయంతి వేడుకలు వివాదాస్పద మైంది. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు వాసవి మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలి . ఇది జీవోలో ఉన్న సారాంశం. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ నిర్వహణ బాధ్యతలు జిల్లా క్రీడా శాఖల అధికారి రవికుమార్ కు అప్పగించారు.. కలెక్టరేట్లో ఉన్న అధికారులంతా కలిసి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత ఆద్వర్యంలో నిర్వహించారు. క్రీడల శాఖ అధికారి అశోక్ కుమార్ తో పాటు మరో అధికారి కలిసి అర్హత లేని కొంతమంది స్నేహితులను(దగ్గరి బంధువులు)ఈ కార్యక్రమ నిర్వహణకు ఆహ్వానించడంతో వివాదం తలెత్తింది. అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో వైశ్య సామాజిక వర్గం బగ్గుమంది. జిల్లా మరియు స్థానిక పట్టణ వైశ్య సామాజిక వర్గానికి అధ్యక్ష కార్యదర్శులు ఉంటారు. పుర ప్రముఖులు ఉన్నారు పారిశ్రామిక వ్యాపారవేత్తలు ఉన్నారు. అందర్నీ పక్కనపెట్టి అధికారికంగా నిర్వహించే కార్యక్రమానికి ఈ నలుగురిని పిలవడంలో ఆంతర్యం ఏంటని అడుగుతున్నారు. దీంతో వైశ్య సామాజిక వర్గంలో విభేదాలు తలెత్తాయి. కలిసిమెలిసి ఉన్న సామాజిక వర్గంలో అధికారులు చిచ్చు పెట్టడం పట్ల వైశ్య పుర ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ విభేదాలు చిలికిచిలికి ఎమ్మెల్యే మంత్రి వరకు చేరాయి. ఈ విషయమై క్రీడాల శాఖ అధికారి రవికుమార్ ను వివరణ కోరగా సదరు వ్యక్తులను పిలువనేలేదని కలెక్టరేట్లో స్థానికంగా ఉన్న అధికారి కావాలని ఈ సమస్య సృష్టించార ని క్రీడల శాఖ అధికారి రవికుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతకు వివరణ ఇచ్చుకున్నారు.



**ఎవరు ఈ అధికారి..**

మంత్రులు ఎమ్మెల్యేల కాళ్ళ వేళ్ళ పడుతూ ఏళ్ల తరబడి అదనపు శాఖల నిర్వహణ పేరుతో అడ్డగోలు సంపాదనకు మరిగిన ఓ అధికారి కలెక్టరేట్ ను అడ్డంగా బుక్ చేశారు స్థానికుడు కావడంతో వైశ్య సామాజిక వర్గంలో తన బిల్డప్ పెంచుకోవడం కోసం తద్వారా వైశ్యులకు ఉండే సమస్యలను పరిష్కరించే నేపథ్యంలో అడ్డగోలు సంపాదించాలని ఆధిపత్య ఉద్దేశంతో ఈ వివాదానికి తెరలేపినట్లు స్పష్టంగా తెలుస్తుంది. కలెక్టరేట్ వర్గాలకు సంబంధం లేని సమస్యలు తీసుకొచ్చి కలెక్టరేట్ కు అంటగట్టి బదనాం చేసే కార్యక్రమాన్ని ముందట వేసుకోవడం పట్ల కలెక్టరేట్ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 15 ఏళ్ల నుంచి ఉద్యోగం వెలగబెడుతూ కలెక్టరేట్ అడ్డాగా చేసుకొని రోడ్డున పోయే సమస్యలన్నీ తీసుకొచ్చి అధికారుల నెత్తిన రుద్దుతున్నారని విమర్శలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. గతంలో కూడా ఈ అధికారి మున్సిపల్, మాతా శిశు సంక్షేమ శాఖ ల నిర్వహణ లో అనేక అవకతవకలు పాల్పడి ఆ అదనపు శాఖల నుంచి గెంటివేయబడ్డారు. ప్రస్తుతం వెటర్నరీ శాఖలో విధులు నిర్వహిస్తూ వివాదాలను ఉన్నతాధికారుల నెత్తిన పెట్టి కలెక్టరేట్ను అనేక సందర్భాల్లో పత్రికల్లో పతాక శీర్షికకు చేర్చిన ఘనత ఈ అధికారికే దక్కు తుంది. తాజాగా వాసవి మాత జయంతిని అధికారికంగా జరుపుకునే కార్యక్రమంలోకి చొరబడి వివాదం సృష్టించారు.. పైగా వైశ్య సామాజిక వర్గానికి చెందిన వాట్సాప్ గ్రూపులో నా తడాఖా చూశారు అంటూ సదర్ అధికారి చుట్టం చౌరస్తాల వద్ద వైశ్య ప్రముఖులను సవాల్ విసిరే యత్నం తో వివాదం మరింత ముదురుతుంది. ఈ అధికారి పై మహిళా ఉద్యోగులను వేధించిన సందర్భంలో మూడు ఫిర్యాదులు నమోదయ్యాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ల కాళ్ల వెళ్ళబడి గట్టెక్కినట్లు కలెక్టరేట్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా వాసవి మాత జయంతిని కూడా వివాదాస్పదం చేసి సైలెన్స్ సైడ్ అయిపోయిన అధికారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకొని జిల్లా నుంచి సాగనంపాలని వైశ్య సామాజిక వర్గ నేతలు కలెక్టరేట్ వర్గాలు జిల్లా కలెక్టర్ ఓ విజ్ఞప్తి చేస్తున్నాయి.



## గోపల్‌దిన్నెలో గడ్డివాములు దగ్ధం


**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం)**


జోగులాంబ గద్వాల జిల్లా గోపాల దిన్నె గ్రామంలో పశువుల కోసం పోగు చేసుకున్న పశు గ్రాసం అగ్నికి ఆహుతైంది. స్థానికులు తెలిపిన మేరకు... ఇటిక్యాల మండలం గోపల్‌దిన్నె గ్రామానికి చెందిన బోయ రంగస్వామి గ్రామ సమీపంలో గల దొడ్లలో 8 ట్రాక్టర్ తో కూడిన రెండు గడ్డి వాములు వేసుకున్నారు. అయితే సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు వ్యాపించి కాలిపోవడంతో రైతు కన్నీమున్నీరయ్యారు. మంటలను చూసిన గ్రామస్తులు ఆర్పేందుకు ప్రయత్నించారు మంటలను అదుపు చేయడం గ్రామస్తులకు సాధ్యం కాలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకునే లోపు రూ. 1.30 లక్షల విలువైన గడ్డి వాములు కాలి బూడిదయ్యాయి. బాధిత రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, గడ్డివాములకు నిప్పంటిచిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదు

### జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 27, (నినాదం):**





సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య (పథకం) కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చిన్న చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళు దేశంలో అత్యున్నత పదవులు పొందారని, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కష్టపడి చదివితే మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సంకల్పం తీసుకున్నాక ఏ రోజు ఏం చేయాలనే ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. చదువును అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. బాల సదనం ,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులతో మాట్లాడి భవిష్యత్తులో ఎవరెవరు ఏం అవుతారని అడిగి తెలుసుకున్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఉంటూ 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత యువతకు మద్దతు గా ఆఫ్టర్ కేర్ పునరావాసం లో ముఖ్యమైన సహాయక రంగాలైన చదువు కొనసాగించడానికి సహాయం, నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ, ఉద్యోగం పొందేందుకు సహాయం, తాత్కాలిక నివాసం, మానసిక కౌన్సిలింగ్, మార్గదర్శకత్వంతో పాటు యువత స్వతంత్రంగా జీవించేందుకు సహాయం చేయు అంశాల గురించి జిల్లా కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం అనాథ పిల్లలకు డీ సీ పీ యూ స్టాఫ్ సహాయంతో తీసుకువచ్చిన జనన ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ , కుల ధృవీకరణ, బ్యాంకు ఖాతా పత్రాలను,చిల్డ్రన్ హోమ్ పిల్లలకు హెల్త్ ఇన్సూరెన్స్ (అబా ) కార్డ్స్ ని కలెక్టర్ ప్రియాంక పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరిష్మా,చైల్డ్ వెల్ఫేర్ అధికారి నర్సిములు, డీ సీ పీ యూ, చైల్డ్ హెల్ప్ లైన్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లాలో ఎటు చూసినా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 27 (నినాదం)**

ఇంధనం కొరత లేదు.. నిల్వలు సమృద్ధిగానే ఉన్నాయని' పౌర సరఫరాల శాఖ చెబుతోంది. కానీ, జిల్లాలో హఠాత్తుగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడం ఆందోళన కలిగిస్తోంది. గద్వాల్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ దొరకక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ఉదయం నుంచి గద్వాల్ లోని వివిధ పెట్రోల్ బంకుల్లో నో-స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. స్టాక్ ఉన్న బంకుల వద్ద ఇంధనం కోసం వందల సంఖ్యలో వాహనదారులు బారులు తీరారు. మరో వైపు అత్యవసరంగా పెట్రోలు, డీజిల్ కోసం వచ్చిన వాహనదారులు గత్యంతరం లేక బయట దుకాణాల్లో బ్లాక్ లో కొనుగోలు చేయాల్సి వచ్చింది. మరి కొందరు మిగతా ఏరియాల్లో గల పెట్రోల్ బంక్ ల వద్దకు పరుగులు తీయగా అక్కడ అదే పరిస్థితి ఉండడంతో పెట్రోల్ కోసం మరోచోటకు తిరగాల్సి వచ్చింది. డీజిల్ ఎక్కడా దొరకడం లేదని, అధికారులు పరిస్థితిని వెంటనే చక్కదిద్దాలని కోరుతున్నారు.

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

సంపాదకీయం

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం వి ద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మ ర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మెహరింప జేస్తోంది. హర్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు.శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ వి డియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హార్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హార్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

# ట్రంప్‌పై వ్యతిరేతతోనే దాడి



### నోట్ ద్వారా ప్లాన్ వెల్లడించిన దాడి నిందితుడు

### అమెరికా అధ్యక్షుడిపై కాల్పుల ఘటన భద్రతపై ఉలిక్కి పడేలా చేసిన వ్యక్తి

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న శ్వేతసౌధం కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటన నిందితుడు కోల్ టొమాస్ అలెన్ గురించి కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అతడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా దాడికి ముందే ఓ నోట్‌ను తయారుచేసి, దానిని కుటుంబసభ్యులకు పంపాడు. ట్రంప్ గురించి....పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి వంటి పదాలను అందులో వాడాడని అంతర్జాతీయ విడియా కథనాలు పేర్కొన్నాయి. అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను అని ఆ నోట్‌లో నిందితుడు రాసుకున్నాడు. అలాగే తాను ఎవరిని టార్గెట్ చేయాలను కున్నాడో ఒక జాబితాను సిద్ధం చేసుకున్నాడు. తన జోలికి రానంతవరకు అతిథులు, ఇతర సిబ్బందిని, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపైనా కాల్పులు జరపనని పేర్కొన్నాడు. అలాగే హోటల్ భద్రత ఘోరంగా ఉందని, తాను భారీ రైఫిల్‌ను తెచ్చినా ఎవరూ గుర్తించేవారు కాదంటూ నిందితుడు వ్యాఖ్యానించాడు. ఇక కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు వి డియాతో మాట్లాడుతూ.. నోట్‌లో ఉన్న ఆరోపణలను తోసిపుచ్చారు. నిందితుడు రాసుకున్నది వి గురించే అని భావిస్తున్నారా..? అని విడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. అతడే దానిని రాసుకున్నాడు. కానీ నేను రేపిస్ట్‌ని కాను. ఏమాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని అంటూ తనను ప్రశ్నించిన రిపోర్టర్‌పై అసహనం వ్యక్తంచేశారు. ప్రస్తుతం నిందితుడు రాసుకున్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకోవాలని అతడు ప్రయత్నించినట్లు వెల్లడవుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో ఆయన, సతీమణి మెలనియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తుపాకులు, కత్తులతో వచ్చిన ఆగంతుకుడు 'శ్వేత సౌధం విలేకరుల సంఘం' విందు జరుగుతున్న హోటల్‌లోని బాల్‌రూంవైపు వెళ్తూ కాల్పులకు దిగడంతో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ట్రంప్‌ను రక్షించడానికి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆగమేఘాలపై స్పందించగా.. కాల్పుల చప్పుళ్లు వినగానే ప్రాణభయంతో పలువురు అతిథులు టేబుళ్ల కింద దాక్కోవాల్సి వచ్చింది. నిందితుడు కోల్ టొమాస్ అలెన్‌ను (31) అక్కడికక్కడే నిర్బంధంలో తీసుకుని సంకెళ్లు వేశారు. అతడి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఘటన తర్వాత కూడా విందు కొనసాగించాలని ట్రంప్ గట్టిగా భావించినా.. భద్రతాధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణం ఖాళీ చేయడమే మేలని సూచించి ఆయనను శ్వేతసౌధానికి తరలించారు. ట్రంప్‌పై దాడికి ప్రయత్నించడం రెండేళ్లలో ఇది మూడోసారి.

# మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలకు అంతం లేదా

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలు శృతి మించి పోతున్నాయి గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్సలు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారి పాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్సలను ఉమ్మడి ఆంధ్రప్రదేశలో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్సలు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీ వారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్సల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘాటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాల లో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్సలను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్సల ఆగడాలను ప్రారంభం లోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్సలు విజృంభిస్తున్నా యి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రో రుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్సల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు. 10 మందితో సంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ.30వేల మైక్రో రుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణ పరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోనలు కూడా ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రో రుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలా పడుతున్నారు. రుణ వాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళం పెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోనలో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రో ఫైనాన్స ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణ గ్రహితలు అయిన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘాటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. మహిళలతో పాటు పురుషులు కూడా సంఘాలుగా ఏర్పడి మైక్రో రుణాలు పొందుతుండటంతో ఆయా కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది.రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో వేలాది మైక్రోఫైనాన్సలు వున్నాయి అన్ని చెన్నయి రాష్ట్రం లో నుండే కార్య కలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయిరూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లు చేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణ గ్రహితల పరువును బజారులో నిలదీస్తున్నారు. దీంతో వాయిదాల చెల్లింపునకు కూడా పలువురు మహిళలు అధిక వడ్డీతో అప్పులు చేస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో మైక్రో ఫైనాన్సలను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయిలేనిపక్షంలో పలు పేద కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహన రాహిత్యం, ఆర్థిక అవసరాల కోసం అధికవడ్డీతో రుణాలు తీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితి ఉంది స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది.

మైక్రో ఫైనాన్సల రుణాలతో సమభావన, స్త్రీ నిధి రుణాలను పలువురు మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. మైక్రో రుణ వాయిదా ప్రతీవారం చెల్లించాల్సి ఉండడంతో బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. వారం వాయిదా చెల్లింపులో ఏ మాత్రం ఆలస్యం జరిగినా మైక్రో ఫైనాన్స ఏజెంట్లు సంబంధిత మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతో ప్రభుత్వం మైక్రో ఫైనాన్సలపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో లింకేజీ రుణాల బకాయిలు పెరుగడంతో పాటు పలువురు మహిళల జీవితాల్లో మైక్రో రుణాలు తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.ప్రభుత్వాలు వీని మీద ఆంక్షలు విధించాలి

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా తెలంగాణ
సామాజిక రచయితల సంఘం
రాష్ట్ర అధ్య క్షులు
9848445134



### ఇరాన్ దాడుల నుంచి రక్షణకు యుఎఇకి ఇజ్రాయిల్

# ఐరన్ డోమ్

### అమెరికా పత్రిక సంచలన కథనం

న్యాయార్క్ :

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగులుతున్న వేళ యుఏఈని ఇజ్రాయిల్ అనూహ్యంగా ఆదుకొంది. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను యుఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకొంది. కానీ, కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మిత్రదేశాల సాయం కోరింది. దీంతో ఇజ్రాయెల్ ముందుకొచ్చి దానికి సాయం చేసినట్లు అమెరికా పత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్ తన ఐరన్‌డోమ్ వ్యవస్థను యుఏఈకి పంపించడంతోపాటు.. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా అక్కడికి తరలించింది. ఇరాన్ దాడుల తీవ్రత పెరగడంతో యుఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్‌కాల్ వెళ్లింది. ఆ తర్వాతే ఐరన్ డోమ్ వ్యవస్థను యుఏఈకి తరలించాలని ఇజ్రాయెల్ ప్రధాని నుంచి ఐడీఎఫ్ దళాలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఇరాన్ దాడులకు ప్రధాన గా మారిన అబుదాబికి ఊరట లభించింది. దీంతో డజన్లకొద్దీ ఇరాన్ క్షిపణులను యుఏఈ ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో అడ్డుకొంది. ఇరాన్ ఈ యుద్ధ సమయంలో మొత్తం ఆ దేశంపై 550 బాలిస్టిక్ క్షిపణులు, 2,200 డ్రోన్లు ప్రయోగించినట్లు అబుదాబి రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ చర్యతో ఇజ్రాయెల్యుఏఈ మిత్రత్వం మరింత పెరిగినట్లు అమెరికా విడియా సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దేశం బయట తన సొంత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మోహరించింది యుఏఈలోనే. అయితే అమెరికా కూడా తన సొంత ఐరన్ డోమ్‌ను వాడుతోంది.

# ఆధునిక టెక్నాలజీ వినియోగంతో శ్రామికుల భద్రత, ఆరోగ్యం !

**(28 ఏప్రిల్ "ప్రపంచ పని ప్రదేశ భద్రత మరియు ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)**

ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం పొందే కనీస ప్రాథమిక హక్కు ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 28 ఏప్రిల్ రోజున "ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యం దినోత్సవం (వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్)" అనబడే కార్యక్రమాన్ని 2003 నుంచి ఐరాసకు చెందిన ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నిర్వహిస్తోంది. వృత్తిపరమైన ప్రమాదాలు, వ్యాధుల నివారణను ప్రోత్సహించడానికి, పని ప్రదేశాల్లో భద్రతతో పాటు ఆరోగ్యకర వాతావరణాన్ని పెంచడానికి అవసరమైన అవగాహనను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. కార్మికులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఉద్యోగంలో అనుకోని ప్రమాదాలు, వ్యాధులు అనే ప్రధాన సమస్యలతో 2.3 మిలియన్ల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు.

**పనిలో భద్రత, ఆరోగ్యాల కల్పనలో ఏఐ, డిజిటల్ టెక్నాలజీ పాత్ర:**

"ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం" వేదికగా ప్రభుత్వాలు, సంస్థలు, ట్రేడ్ యూనియన్లు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. 2026 ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం ఇతివృత్తంగా "పని ప్రదేశంలో మంచి మానసిక సామాజిక వాతావరణం – అభివృద్ధిలో శ్రామికులు, సంస్థల సన్మార్గ ప్రయత్నాలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. దాదాపు 50% కార్మికులు పని ప్రదేశాల్లో అభద్రత, అనారోగ్యాలను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. ఆసియాలో కార్మికులు అత్యధికంగా వీటి బారినపడి ప్రాణాలు కోల్పోవడం లేదా అనారోగ్యాల కోరల్లో చిక్కడం ఆందోళనను కలిగిస్తున్నది. పని ప్రదేశ అనారోగ్యాల్లో హృద్రోగాలు అధికంగా నమోదు కావడం దురదృష్టకరం. ఐరాస – ఐఎల్ఓ వివరణ ప్రకారం పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యకర వాతావరణం పొందడం వారి కనీస హక్కు అని తెలుసుకోవాలి. అన్ని పనుల్లోకెల్ల గనుల్లో పని చేసే కార్మికులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు.

**అత్యాధునిక టెక్నాలజీ వాడకంతో తగ్గిన ప్రమాదాలు:**

వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పొందడానికి నేటి అత్యాధునిక ఏఐ, డిజిటల్ టెక్నాలజీలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ప్రమాదకరమైన పని ప్రదేశాలు, విష పదార్థాల నియంత్రణ, అతి ఉష్ణోగ్రతలు, ప్రమాదకర వాతావరణం లాంటి పరిస్థితుల్లో రోబోటిక్స్ వాడడం వల్ల పనులు త్వరగా, సులభంగా పూర్తి అవుతున్నాయి. రోబోలు, డ్రోన్లు లాంటి సాంకేతిక ఆవిష్కరణలతో ప్రమాదకరమైన పనులను తేలికగా చేయడం, ప్రమాద హెచ్చరికలకు డిజిటల్ సెన్సార్లు వాడడం సర్వసాధారణం అయిపోయింది. టెక్నాలజీని తొందరపడి వాడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కూడా తెలుసుకోవాలి. నేడు రోబోటిక్స్, ఏఐ – ఎంఎల్, ఎగ్జోస్కెలిటన్స్, మానవ రహిత వైమానిక వాహనాలు, ఐఓటి, రిమోట్ కంట్రోల్ వర్క్, వర్చువల్ అండ్ ఆగ్యుమెంటెడ్ రియాలిటీ లాంటి టెక్నాలజీలను ప్రమాదకర పని ప్రదేశాల్లో వినియోగించడం క్రమంగా పెరుగుతోంది.

వృత్తిపరమైన ఆరోగ్యం, సురక్షిత వాతావరణమే ప్రాధాన్యంగా సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, వాతావరణ మార్పులను అడ్డుకోవడం వల్ల ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 కూడా సుసాధ్యం అవుతాయని గమనించాలి. పని ప్రదేశాల్లో భద్రత కొరవడినపుడు కార్మికుల అనారోగ్యాలు పెరిగి వారితో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతూ, దీర్ఘకాలిక వ్యాధుల బారినపడతారని గమనించాలి. ఈ విషయాలన్నీ గమనిస్తూ పని ప్రదేశాల్లో సరైన భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడం వల్ల ఉత్పత్తి పెరిగి దేశాభివృద్ధి వేగము పుంజుకుంటుందని తెలుసుకుందాం, శ్రామికుల ఆరోగ్యమే యాజమాన్యాల మహాభాగ్యమని నమ్ముదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037




### ఏప్రిల్ 28.. అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం

**ప్రతి ఏటా ఏప్రిల్ 28 న ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం' (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్ కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని 'గల్ఫ్ అమరుల దినోత్సవం' (గల్ఫ్ మార్టియర్స్ డే) గా నిర్వహిస్తున్నారు.**

# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు.

ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం.

గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి.

విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు.

2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం.

శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి.

శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి.

ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది.

తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది.

గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని,

గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని గల్ఫ్ కార్మికుల డిమాండ్. ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు విడుదల చేసి, ఎక్గ్రెషియా చెల్లిస్తున్నది. ఇంకా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

# నిమ్మ తొక్కతో ఇంట్లో..
# ఈ పనులు చేసి డబ్బు ఆదా చేయొచ్చు..!

*వంట పాత్రలపై పేరుకుపోయిన మొండి జిడ్డును వదిలించడానికి నిమ్మ తొక్క బేకింగ్ సోడా మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడాపై కొన్ని చుక్కల నిమ్మరసం పిండి, ఆ మిశ్రమాన్ని పాత్రలపై రాసి 10 నిమిషాల తర్వాత అదే తొక్కతో రుద్దితే జిడ్డు మాయమవుతుంది. అలాగే, నల్లగా మారిన ఇత్తడి విగ్రహాలు లేదా రాగి పాత్రలను మెరిపించడానికి నిమ్మ తొక్కపై కొద్దిగా ఉప్పు చల్లి రుద్దండి. ఖరీదైన పాలిష్‌లు లేకుండానే అవి కొత్తవాటిలా మెరిసిపోవడం మీరు గమనిస్తారు. చివరగా గోరువెచ్చని నీటితో కడిగితే చాలు.*





**కుక్కర్ మరకలు తొలగించే 'సోకింగ్' పద్ధతి**

ప్రెషర్ కుక్కర్ లోపల లేదా టీపాట్‌ల అడుగున ఏర్పడే తెల్లటి మరకలను రుద్ది వదిలించడం కష్టమైన పని. అటువంటి సందర్భాలలో మురికి పాత్రలో నీరు పోసి, అందులో 2-3 నిమ్మ తొక్కలను వేసి 5-10 నిమిషాల పాటు మరిగించాలి. నిమ్మరసం నీటిలో కరిగి లోపలి మురికిని మెత్తబరుస్తుంది. ఆ తర్వాత పాత్రను తేలికగా రుద్దితే లోపలి భాగం తళతళలాడుతుంది. ఈ పద్ధతి వల్ల మీ శ్రమ తగ్గడమే కాకుండా పాత్రలు కూడా సురక్షితంగా ఉంటాయి.

**సహజసిద్ధమైన మల్టీ-పర్పస్ క్లీనర్ స్ప్రే**

నిమ్మ తొక్కలను వెనిగర్‌తో



కలిపి ఒక శక్తివంతమైన నేచురల్ క్లీనర్‌ను తయారు చేసుకోవచ్చు. ఒక స్ప్రే బాటిల్‌లో సమాన పరిమాణంలో వెనిగర్ నీటిని తీసుకుని, అందులో నిమ్మ తొక్కలను వేసి 2-3 రోజులు పక్కన పెట్టాలి. ఈ ద్రవాన్ని కిచెన్ కౌంటర్‌టాప్‌లు, సింక్ డ్రెయిన్‌లు టైల్స్‌పై స్ప్రే చేసి తుడుచుకోవచ్చు. ఇది కేవలం శుభ్రపరచడమే కాకుండా, రసాయనాల వాసన లేకుండా మీ వంటగదిని నిమ్మకాయ సువాసనతో తాజాగా ఉంచుతుంది. నిమ్మ తొక్కలను పారేయకుండా ఇలా ఉపయోగించడం వల్ల డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, మీ ఇల్లు రసాయన రహితంగా మారుతుంది. పర్యావరణానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది

## ఈ నెల చివరి వరకు ఇంటిపన్నులో 5 శాతం రిబేట్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..
### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (నినాదం):** ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లలో 5 శాతము రిబేట్ ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజల సహాయ సహకారాలతో ఇప్పటి వరకు స్థానిక మున్సిపాలిటీలో కోటి 42లక్షల రూపాయలు చెల్లించారని, రిబేట్ 5 శాతం సద్వినియోగం చేసుకొని, వారు ఈ నెల చివరి వరకు ఇంటి పన్ను చెల్లించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణీ, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఘనంగా అవిర్భావ దినోత్సవం



**తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ కట్టుబాటు కొనసాగుతుంది**

**నగర బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చల్ల హరిశంకర్**

**కరీంనగర్, ఏప్రిల్ 27(నినాదం):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింతకుంటలో పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ గులాబీ జెండాను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు.
తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం స్థాపించబడిన టిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్ల పాటు అభివృద్ధిని ముందంజలో నడిపించారని, ప్రజలు మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ఈ పార్టీని తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, గంగాధర చందు, మీర్ సౌకత్ అలీ, బొంకూరి మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం త్యాగరాయ శెట్టి

## నేడు పిట్టి త్యాగరాయ శెట్టి వర్ధంతి

**మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి మ్నుందు , మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్ గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది.**

1950 లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మొత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు. పాలనా వ్యవహారాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్.

త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని
నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా
ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.
మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పోరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్థవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.

విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు.1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది.

త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్



పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి.

బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.

1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు.

దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు.
సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.


**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# హల్వాతో బోర్ కొట్టిందా? ఇలా ట్రై చేయండి..

కావలసిన పదార్థాలు:

1 కప్పు బొంబాయి రవ్వ
2 కప్పుల పాలు
1 కప్పు పంచదార
1 కప్పు దేశీ నెయ్యి
1/2 టీస్పూన్ యాలకుల పొడి
జీడిపప్పు, బాదం, పిస్తా (తరిగినవి)

తయారీ విధానం..
మొదటగా ఒక గిన్నెలో బొంబాయి రవ్వను తీసుకుని, పాలు పోసి బాగా కలపాలి. దీనిని కనీసం ఒకటి నుండి రెండు గంటల పాటు నాననివ్వాలి. ఇలా చేయడం వల్ల రవ్వ పాలను పీల్చుకుని ఉబ్బుతుంది. ఆ తర్వాత మందపాటి అడుగు ఉన్న బాణలిలో నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో పంచదార వేసి తక్కువ



మంట మీద కలుపుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగి, లేత గోధుమ రంగులోకి (ఝుతీఝుఎవశ్రీఅఓవ) మారిన వెంటనే, ముందుగా పాలలో నానబెట్టుకున్న రవ్వ మిశ్రమాన్ని ఇందులో కలపాలి.

రవ్వను కలిపినప్పుడు మిశ్రమం మొదట గట్టిగా అనిపించినా, కలుపుతూ ఉంటే నెయ్యిలో కలిసి మెత్తబడుతుంది. మధ్యస్థ మంట మీద నిరంతరం కలుపుతూ ఉంటే, అంచుల నుండి నెయ్యి వేరుపడి హల్వా గరుకుగా మారుతుంది. చివరిగా యాలకుల పొడి, డ్రై ఫ్రూట్స్ వేసి రెండు నిమిషాలు ఉంచి స్టవ్ ఆపివేయాలి. పంచదారను మరీ ఎక్కువగా మరిగిస్తే చేదు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి రంగు మారగానే రవ్వ కలపడం ముఖ్యం. నెయ్యిని ఉదారంగా వాడటం వల్ల హల్వాయి స్టైల్ రుచి వస్తుంది. సాధారణ హల్వా కంటే భిన్నమైన ఆకృతి, క్యారమెల్ సువాసన మఖండీ హల్వాను ప్రత్యేకంగా చేస్తాయి. ఈ కొత్త రెసిపీతో మీ ఇంటిల్లిపాదికీ తీపి గుర్తులను అందించండి.



# ఎస్‌బీఐలో కేవలం రూ.1 లక్ష డిపాజిట్ చాలు

## రూ.42,524 వడ్డీ.. అద్భుతమైన స్కీమ్

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అతిపెద్ద కస్టమర్ బేస్‌ను కలిగి ఉండటమే కాకుండా, దేశవ్యాప్తంగా అత్యంత విస్తృతమైన శాఖల నెట్‌వర్క్‌ను కూడా కలిగి ఉంది.**




దేశంలోని ఈ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) పథకాల ద్వారా తన కస్టమర్లకు ఆకట్టుకునే రాబడులను అందిస్తోంది. ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు ప్రస్తుతం తన కస్టమర్ల ఎఫ్‌డీ ఖాతాలపై 3.05% నుండి 7.15% వరకు బంపర్ వడ్డీ రేట్లను అందిస్తోంది. ఇక్కడ కేవలం రూ.1 లక్ష డిపాజిట్‌పై రూ.42,524 వరకు స్థిర వడ్డీ రాబడిని అందించగల ఒక నిర్దిష్ట ఎస్‌బిఐ ఎఫ్‌డీ పథకాన్ని పరిశీలిద్దాం.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కనీసం 7 రోజుల నుండి గరిష్టంగా 10 సంవత్సరాల కాలపరిమితితో ఎఫ్‌డీ ఖాతాను తెరవవచ్చు. ాదీ× 7-రోజుల ఖీణ పథకాలపై 3.05% నుండి 3.65% వరకు; 46 నుండి 179 రోజుల కాలపరిమితి గల పథకాలపై 4.90% నుండి 5.50% వరకు; అలాగే 180 నుండి 210 రోజుల కాలపరిమితి గల పథకాలపై 5.65% నుండి 6.25% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు 5 నుండి 10 సంవత్సరాల కాలపరిమితి గల ఎఫ్‌డీ ఖాతాలపై 6.05% నుండి గరిష్టంగా 7.15% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది.

ఒక సాధారణ పౌరుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో వారికి మొత్తం రూ.1,35,018 లభిస్తుంది. ఇందులో రూ.35,018 వడ్డీ భాగం ఉంటుంది. మీరు సీనియర్ సిటిజన్ అయి ఉండి, ాదీ× 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,41,826 లభిస్తుంది. ఇందులో రూ.41,826 వడ్డీ ఉంటుంది. అదేవిధంగా మీరు సూపర్ సీనియర్ సిటిజన్ అయి ఉండి ఎస్‌బీఐ 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,42,524 లభిస్తుంది. ఇందులో రూ.42,524 వడ్డీ ఉంటుంది.

## 8 శాతం పతనమై కోలుకున్న పేటీఎం షేర్లు!

నినాదం మార్కెట్

పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు భారీగా పతనమయ్యాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రద్దు చేసిన నేపథ్యంలో ఆ ప్రభావం సంస్థ షేర్లపై కనిపించింది. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ స్టాక్ ఓ దశలో 8 శాతానికి పైగా పతనమై తర్వాత కోలుకుంది.

మార్కెట్ ప్రారంభమైన కాసేపటికే




పేటీఎం షేరు విలువ ఎన్ఎస్ఈ సూచీలో దాదాపు 8.38 శాతానికి పైగా పడిపోయి రూ.1,051.10కి చేరింది. సెన్సెక్స్‌లో సైతం 8.37 శాతం మేర క్షీణించి రూ.1,051కు చేరుకొని ఆపై కోలుకుంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఒక శాతం నష్టంతో రూ.1,127.85 వద్ద కదలాడుతోంది. అయితే, ఆర్‌బీఐ పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్ రద్దు చేసినప్పటికీ ఆర్థికంగా తమ కంపెనీపై అది ఎలాంటి ప్రభావం చూపబోదని వన్97 కమ్యూనికేషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది.

## చమురు షాక్ తప్పదు.. గోల్డ్‌మన్ శాక్స్



ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ కూడా చమురు ధరలు నాలుగో త్రైమాసికానికి పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. బ్రెంట్ 90 డాలర్ల వద్ద, డబ్ల్యూటీఐ 83 డాలర్ల వద్ద ఉండొచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో చమురు ఉత్పత్తి తగ్గొచ్చని తెలిపింది. దీనికితోడు శుద్ధి చేసిన చమురు ఉత్పత్తుల ధరలు భారీగా ఉండటం కూడా అధిక ధరకు ఓ కారణమని పేర్కొంది. పశ్చిమాసియా సంక్షోభానికి షాకులు తోడవుతాయని వెల్లడించింది.

**పెరిగిన ధరలు:** ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. నేడు బ్రెంట్ క్రూడ్ ధర 2 శాతం ఎగబాకి 107.49 డాలర్లకు చేరింది. ఏప్రిల్ తర్వాత ఇదే అత్యధిక ధర. ఇక అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ కూడా 1.77 డాలర్లు ధర పెరిగి 96.17 డాలర్ల వద్దకు చేరింది.

**లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు**
దేశీయ మార్కెట్ సూచీలు ఈ వారం లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9.19 గంటల సమయంలో సెన్సెక్స్ 392 పాయింట్లు పెరిగి 77,056 వద్ద, నిఫ్టీ 126 పాయింట్లు పెరిగి 24,024 వద్ద ట్రేడవుతున్నాయి. ఇక డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు పడిపోయి రూ. 94.27 వద్ద ట్రేడవుతోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 24 వేల ఎగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా-ఇరాన్ మలి విడత చర్చలపై మళ్లీ ఆశలు చిగురించడంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు పరుగులు తీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా ముందు ఇరాన్ కొన్ని ప్రతిపాదనలు ఉంచిందన్న వార్తలతో సెంటిమెంట్ బలపడింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, ఐటీ స్టాక్స్ రాణించడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24 వేల ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 76,856.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,664.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,420.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 639.42 పాయింట్ల లాభంతో 77,303.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 194.75 పాయింట్ల లాభంతో 24,092.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.18గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, రిలయన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4702 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పోలీసులకు ఫైరింగ్ శిక్షణ

## పాల్గొన్న ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, ఏప్రిల్ 27(నినాదం):** వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని స్థానిక కొత్రేపల్లి లోని ఫైరింగ్ రేంజ్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. అదేవిధంగా ఎస్‌హెచ్‌వోలు ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొనడం జరిగింది. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారుల ఫైరింగ్ విధానాన్ని ఎస్పీ పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించే సామర్థ్యం పోలీసు సిబ్బందిలో ఉండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రతి పోలీసు అధికారి ఆయుధాల వినియోగంపై పూర్తి ప్రావీణ్యం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు తమ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌పై పూర్తి అవగాహన కల్పించాలని, ఫైరింగ్ గ్రౌండ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతను



కాపాడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అవసరమైన శిక్షణను నిరంతరం అభ్యసించడం ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. తుపాకుల దగ్గర పెట్టుకొని విధులు నిర్వహించే అధికారులు తగు జాగ్రతలు పాటించాలని, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు పోలీసుల ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, తద్వారా శాంతిభద్రతల పరిరక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తత, క్రమశిక్షలో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లాలోని పిసి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, వికారాబాద్ సబ్ డివిజన్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్‌పి యాదయ్య, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, జిల్లా ఏఆర్ డిఎస్పీ వీరేష్,సిఐ లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదం

### కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రోడ్డమేస్త్రీ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ (బి)కి చెందిన షేక్ నజీర్ మియా అనారోగ్యం కారణంతో నిమ్స్ ఆస్పత్రి లో చేరి చికిత్స పొందుతున్నారు. ఈసందర్భంగా వారి ఆర్థిక పరిస్థితి గమనించి స్థానిక కాంగ్రెస్ డివిజన్ నాయకులు గుమస్తా మధుసూదన్, రఘురెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే కూన శ్రీశైలం గౌడ్ స్పందించి ప్రభుత్వం ద్వారా (2.5 లక్షల) రెండు లక్షల యాభై వేల రూపాయల విలువ గల ఎల్ఓసి కాపీని సోమవారం కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో నజార్ మియా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఎవరికి సీటు వచ్చినా సమిష్టిగా గెలిపించుకోవాలి

### డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ గాజులరామారం, మహాదేవపురం డివిజన్ల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రెండు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి అవకాశం వచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, పిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, సిహెచ్ బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, దంపనబోయిన శ్రీనివాస్, దేగల సతీష్, యామ్ సాగర్, దుగ్యాల ప్రసాద్, ఎండి తౌఫిక్, డాన్ శ్రీను, లక్ష్మీనారాయణ రెడ్డి, నరేందర్ రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సేవ కూడలిలో జెండా ఆవిష్కరణ చేసి సంబరాలు చేసుకున్న అల్వాల్ సర్కిల్ బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలకు ఎన్నటికైనా బిఆర్ఎస్ పార్టీయే కొండంత అండ ఉంటుందని రానున్న రోజుల్లో తిరిగి తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి అనిల్ కిషోర్ గౌడ్ డోలి రమేష్ శ్రీధర్ గౌడ్ ఢిల్లీ పరమేష్ శోభన్ బాబు యాదగిరి గౌడ్ చరణ్ గిరి సాజిద్ నార్ల సురేష్ సయ్యద్ మోసిన్ డోలి సుధీర్ శ్రీనివాస్ భాస్కర్ మహేష్ లింగారెడ్డి లోకేష్ రాజు నిర్మల రెడ్డి సులోచన సరిత రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో రగిలిన జ్వాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొని బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడుగడుగునా అవమానాలకు గురైన తెలంగాణ ప్రజల గుండెల్లో రగిలిన జ్వాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్. ఎక్కడ నీ తెలంగాణ అని ప్రశ్నించిన వారికి తన సంకల్ప దీక్షతో చావు నోట్లో తలపెట్టి ఢిల్లీకి తెలంగాణ సెగ తగిలేలా కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత దీక్షా దక్షుడు పెద్దలు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఎన్నటికైనా బీఆర్ఎస్ పార్టీయే కొండంత అండగా నిలుస్తుందన్నారు . రానున్న రోజుల్లో తిరిగి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతి



ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, వనం శ్రీనివాస్, నార్ల కంటి బాలయ్య, సుదర్శన్, రమణా రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యలను మీరైనా పరిష్కరించండి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (నినాదం) :** జర్నలిస్టుల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయని, సమస్యలను మీరైనా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డిని కోరారు. స్పెషల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని సోమవారం పలువురు ఫెడరేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపి జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పత్రాన్ని అందజేశారు. బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు లేవని, జర్నలిస్టుల సంక్షేమం, చిన్న, మధ్యతరహా పత్రికలు, పిరియాడికల్స్ పట్ల గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, సరైన అడ్వర్టయిజ్మెంట్స్ లేవని, ప్రభుత్వం ఇచ్చిన అడ్వర్టయిజ్మెంట్స్‌కి బిల్స్ ఇవ్వడం లేదని, ఫలితంగా ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడ్డారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోగా, పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని, ఒకవైపు ప్రభుత్వ ప్రకటనలు సరిగా లేక మరోవైపు పెండింగ్ బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ గత రెండేండ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన కమీషనర్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో అనేక చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా చాలా ఏళ్లుగా పెండింగ్ లో పెట్టారన్నారు. దీని వల్ల చాలామంది పత్రికల నిర్వాహకులైన జర్నలిస్టులు ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ అనుమతితో నడుస్తున్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేవు. కనీసం అక్రెడిటేషన్ కార్డులైనా ఇవ్వడం లేదని, కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి



రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరారు. కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవో 252 ను సవరించాలన్నారు. ఇకపోతే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తుండగా మన రాష్ట్రంలో ఏ ఒక్క సీనియర్ జర్నలిస్టుకి పెన్షన్ ఇవ్వడంల్లదని అన్నారు. రెండేళ్ళుగా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత కార్డులకు ప్రతి రెండు నెలలకోసారి స్టిక్కర్ వేస్తూ పొడిగిస్తున్నారని, కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారీకి జీవో 252 విడుదలై మూడు నెలలైనా ఇంత వరకు కార్డులు ఇవ్వలేదని, పాత కార్డుల గడువు ఇంకో రెండు రోజులే ఉండగా కొత్త కార్డులు ఇంకా ఇవ్వకపోవడం ఆందోళనకరమని మామిడి సోమయ్య పేర్కొన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని. అవి కూడా ఇంత వరకు లేవన్నారు. కావున సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కమీషనర్ ను కలిసిన వారిలో మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎం. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిల ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 27 (నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు జిల్లా కలెక్టర్లు డిఆర్ఓ చంద్రావతితో కలిసి అదనపు కలెక్టరు (89) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**పటాన్చెరు, ఏప్రిల్ 27(నినాదం):** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కే సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడెం మధు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, గడీల శ్రీకాంత్ తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, 26 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకే అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. గత 26 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతోనే ఉంటూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచే పార్టీగా కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికుల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే పార్టీ ఆశయాలను గ్రామ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రజలతో నిరంతర



అనుబంధం కొనసాగించడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, నర్రా భిక్షపతి, తొంట అంజయ్య, కోమరగూడెం వెంకటేష్ , సురేందర్, ధనరాజ్ గౌడ్, గుండమొల్ల రాజు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు మరియు ఎం పి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండాను ఆవిష్కరించిన సునీత రాజేష్ గౌడ్



**పటాన్చెరు, ఏప్రిల్ 27(నినాదం):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ జీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యకర్తల కోలాహలం మధ్య జరిగిన ఈ వేడుకలో కాట సునీతమ్మ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ రూపమే బీఆర్ఎస్:లి బీఆర్ఎస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన ఒక శక్తివంతమైన ఉద్యమమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఈ పార్టీదేనని అన్నారు. కేసీఆర్ గారి పాలన - ప్రజల సంక్షేమం:లి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ఆమె గుర్తు చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు, రైతులకు రైతుబంధు వంటి పథకాల ద్వారా లభించిన గౌరవం, మహిళా భద్రత మరియు ఆదరణ కేసీఆర్ గారి దార్శనికతకు నిదర్శనాలని కొనియాడారు.లికార్యకర్తలే పార్టీకి బలం:లి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డివిజన్‌లోని వివిధ కాలనీల ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లక్ష్మి వెంకటేశ్వర స్వామికి విశేష అభిషేకాలు



**అల్వాల్, ఏప్రిల్ 27 (నినాదం):** వైశాఖ మాసం శుద్ధ ఏకాదశి ని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి విశేష అభిషేకం సేవ అనంతరం చందనాలంకృతుడైన భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా శ్రీహరికి 108 కలశాలతో శతఘటభిషేకం తో పాటు చందనకాప్పు సేవ నిర్వహిస్తాము. ఇందులో భాగంగా నేటి సోమవారం వైశాఖ శుద్ధ ఏకాదశి ని పురస్కరించుకొని శ్రీవారికి 240 లీటర్ల సుగంధ జలాలు,108 లీటర్ల ఆవుపాలు, పెరుగు, 108 నారి కేళాలు, పంచామృతాలు,15 రకాల పుష్పరసాలు, సుగంధ తైలాలు, సుగంధ ద్రవ్యాలతో అద్భుతాభిషేక సేవ అనంతరం చందన కప్పు సేవ జరిగింది అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**వికారాబాద్, ఏప్రిల్ 27(నినాదం):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన వారు వారి వారి సమస్యలను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు రూపంలో తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు ఫీజు రియాంబర్స్ మంజూరీ చేయించాలని కోరుతూ బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి జంగయ్య జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, తదితరులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ప్రతిపక్షాల డిమాండ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని ఈ సందర్భంగా కోరారు. ఏప్రిల్ 2026 నాటికి తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు దాదాపు రూ 9,000 కోట్ల నుండి రూ 10,000 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సమస్య పరిస్కారం కాని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఈ ప్రభుత్వం నీ వెంటేనే చెల్లించాలని బీ ఆర్ ఎస్వీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది, బిఆర్ఎస్‌వి పోరుబాట ఈ కార్యక్రమంలో శాంత్ కుమార్, వినోద్ కుమార్, జుబేర్, ఇబ్రాహీం, షోహెబ్ అడ్డు, షకీఫ్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బోరాస్ పేటమండలానికి చెందిన అందుడు కిరణ్, మరో బాలిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి కనీసం కాళ్ళకు చెప్పులు లేకుండా వచ్చారు. కిరణ్ అనే చిన్నోడు అందుడనని బతుకు దెరువుకోసం చిరువ్యాపారం చేసుకునేందుకు స్థలం కావాలని జిల్లా కలెక్టర్ స్పంధించి స్థలం ఇప్పించాలని చిన్నారులు ఫిర్యాదులో పేరొన్నారు.



**ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి**

ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో కూడా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవకాశన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. పలువురు ఈ కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేశారు. సమస్యలను విన్నవించారు.

## మే 1న సిద్దిపేటలో అంతర్జాతీయ ముషాయిరా

**సిద్దిపేట ఏప్రిల్ 27(నినాదం):** అంజుమన్ మొహబ్బానే ఏ ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో మే 1వ తేదీ, శుక్రవారం రాత్రి 9 గంటలకు సిద్దిపేటలోని మదీనా ఫంక్షన్ హాల్‌లో 48వ అంతర్జాతీయ కవుల సమ్మేళనం (ముషాయిరా) నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు సయ్యద్ మిష్కిన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రారంభిస్తారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అతిథులుగా హాజరవుతారని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు, డాక్టర్ సతీష్, వేలేటి రాధాకృష్ణ శర్మ, ఉబైద్ అలీ సాబ్రి, జుబేర్ హుస్సేన్, ఫియాజ్ నిజాముద్దీన్ అన్సారీ (ముంబై), తాజ్ అహ్మద్ ఖాన్ గౌరవ అతిథులుగా పాల్గొంటారన్నారు దుబాయ్ నుండి డాక్టర్ జుబైర్ ఫరూక్ అల్ అర్షీ, మస్కట్ నుండి యాహ్యా ఖాన్ తో పాటు ఆగ్రా, అలీఘర్, ముంబై, హైదరాబాద్ తెలంగాణ జిల్లాల నుండి పలువురు హాస్య గంభీర ముషాయిరాలు వినిపించే కవులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి కవితాభిమానులు పెద్ద సంఖ్యలో రావాలని కన్వీనర్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి ముజఫర్ ఆరిఫ్ కోరారు. గతంలో కేసీఆర్ , గవర్నర్, అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రముఖ వార్తాపత్రికల సంపాదకులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. విరామం లేకుండా నిరంతరంగా నిర్వహించడంలో సిద్దిపేట ముషాయిరా ఉర్దూ ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బిఆర్ఎస్ పార్టీ

### ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జవహర్‌నగర్, ఏప్రిల్ 27 (నినాదం):** తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని మాజీ సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఖ్యాతిగాంచాయని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్




అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండలు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండలు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణకు సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, సంక్షేమంలో ప్రపంచంతో పోటీపడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారేనని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి కేసీఆర్ చేసిన కృషి యావత్ తెలంగాణ సమాజం మరవదన్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా నీళ్లను లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో నియామకాలు, కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు సాధించి తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన ఘనత ఒక్క కేసీఆర్ కి దక్కుతుందన్నారు. బంగారు తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన కృషి యావత్ తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది అన్నారు. అనంతరం పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకర్ చారి, వెంకటేష్, సింగన బాలరాజు పటేల్, పరుశురామ్, ప్రసాద్ గౌడ్, మహేష్ జక్కుల భాస్కర్ పటేల్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

**పరిపూర్ణ నిల్వలు ఉన్నాయి**
**వదంతులను నమ్మొద్దు**
**సివిల్ సప్లైస్ శాఖ భరోసా**

**హైదరాబాద్, ఏప్రిల్ 27(నినాదం):**




తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఏ మాత్రం లేదని సివిల్ సప్లైస్ శాఖ స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో ఇంధన కొరతపై వ్యాపిస్తున్న వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అధికారికంగా సూచించింది. రాష్ట్రంలో ప్రస్తుతానికి సాధారణ అవసరాలను, రవాణా రంగం అవసరాలను, రైతాంగ అవసరాలను తీర్చేందుకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. సివిల్ సప్లైస్ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో శాఖ అధికారులు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర సరఫరా జరుగుతుందని తెలిపారు. తాజా నివేదిక ప్రకారం మధ్యాహ్నం 4 గంటల వరకు రాష్ట్రంలో 7,443 కిలోలీటర్ల పెట్రోలు, 11,081 కిలోలీటర్ల డీజిల్ సరఫరా జరిగి, మొత్తం 18,524 కిలోలీటర్ల ఇంధనం పంపిణీ అయినట్లు వెల్లడించారు. సమాన పంపిణీ మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని శాఖ విజ్ఞప్తి చేసింది. అవసరం లేకుండా ఇంధనాన్ని నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. పెట్రోల్ బంక్ సిబ్బంది, స్థానిక పోలీసులతో సహకరించి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రభుత్వం విడుదల చేసే అధికారిక సమాచారం మీద మాత్రమే ఆధారపడాలని కోరింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరిస్థితిని శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. కృత్రిమ కొరత సృష్టించడం, ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా భయాందోళనలు రేకెత్తించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఫిర్యాదులు, సమస్యలు లేదా అక్రమ నిల్వలపై సమాచారం ఇవ్వడానికి ప్రజలు సివిల్ సప్లైస్ హెల్ప్‌లైన్ నంబర్ 1967 ను సంప్రదించాలని సూచించింది.

# ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం

## గ్రామ స్థాయికి శాస్త్రవేత్తలు—రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకం

**రఘునాథ పాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**





**ఖమ్మం, ఏప్రిల్ 27 (నినాదం ):**

ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మొదటి కార్యక్రమంగా రైతుల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను తెలుసు కోవాలని సూచించారు. వచ్చే మే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల్లో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలు ఇవ్వాలని కోరారు. రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల పాటు 51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చన్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు. రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాబోయే రోజులలో ఆహార భద్రత చాలా కీలక అంశంగా మారనుందని, పెరుగుతున్న జనాభా, భూసారం తగ్గడం వంటి సమస్యలు కీలకం కానున్నాయని అన్నారు. వ్యవసాయం సరైన పరిజ్ఞానంతో చేయగలిగితే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు యూరియా వాడకం వీలైనంత వరకు తగ్గించాలని అన్నారు. మన వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్వయంగా రైతేనని, ఆయన పంట పొలాలలో యూరియా వినియోగించడం జరగదని, ఆర్గానిక్ ఫార్మింగ్‌తో మంచి లాభాలు ఉంటాయని అన్నారు. రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మనం తినే ఆహారం కలుషితం కావద్దని, నేడు రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన మేధావులు వచ్చారని, రైతులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (నినాదం)**





రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న పంటను తరలించేందుకు లారీల కొరత ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి జూపల్లి..మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలు చేసిన వెంటనే రవాణా జరిగేలా చూడాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు తమ పంటను నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకురావాలని మంత్రి సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దకొత్తపల్లిలో కేంద్రం ఏర్పాటుతో పరిసర గ్రామాల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, సమయం ఆదా అవుతుందని, దళారుల బెడద లేకుండా రైతులకు మెరుగైన మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులందరిచే స్వీయ జనగణన పూర్తి చేయించాలి

## తపస్ జిల్లా శాఖకు కలెక్టర్ సి హెచ్ ప్రియాంక సూచన

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 27 (నినాదం):**

నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయులందరి చేత స్వీయ జనగణన పూర్తి చేయించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖకు నూతన జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ఉపాధ్యాయులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జనగణనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా నాయకులు సీతారాములు శ్రీనివాస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ చిన్న నరసింహులు మహిళా విభాగం నాయకులు పద్మావతి, నవ్య శ్రీ, వేదావతి, స్వాతి, వెంకటేష్ సాయికిరణ్ రాజేష్ భాస్కర్ శ్రీకాంత్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్

## సాయిపల్లవి కాదు కాదు... రుక్మిణీ వసంత్







జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి రూపొందించబోతున్న సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బలక్ష్మి బయోపిక్ లో సాయి పల్లవి నటించబోతోందనే వార్త కొంతకాలంగా మీడియాలో చక్కర్లు కొడుతోంది. అలానే ఆమె పేరుతో పాటు నయనతార పేరు కూడా ఆ మధ్య వినిపించింది. అలా మరో ఇద్దరు ముగ్గురి పేర్లనూ ఎమ్మెస్ సుబ్బలక్ష్మి పాత్రతో ముడిపెట్టి కొందరు ప్రచారం చేశారు. అయితే ఫైనల్‌గా సాయిపల్లవి దగ్గరే అది ఆగింది. కానీ ఇప్పుడు ఆ పాత్ర సాయి పల్లవి చేజారి... రుక్మిణీ వసంత్ ను చేరిందని వార్తలు వస్తున్నాయి. సాయిపల్లవికి ఈ పాత్ర చేయాలనే కోరిక బలంగా ఉన్నా... ఇప్పటికే ఆమె కమిట్ అయిన సినిమాల కారణంగా డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఈ పాత్రను వదిలేసుకుందని అంటున్నారు. ఇదిలా ఉంటే... పలు కన్నడ, తెలుగు సినిమాలతో ఇప్పటికే దక్షిణాది సినీ అభిమానుల గుండెల్లో చోటు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఎమ్మెస్ సుబ్బలక్ష్మి బయోపికలో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. 'కాంతార: చాప్టర్ 1తో రుక్మిణీ వసంత్ సైతం జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె యశ్ మూవీ 'టాక్సిక్'లో నటిస్తోంది. అలానే ప్రభాస్ సరసన 'డ్రాగన్' చేస్తోంది.

తమిళంలోనూ ధనుష్ మూవీలో రుక్మిణీ వసంత్ ఎంపికైందని వార్తలు వచ్చాయి. కెరీర్ మంచి ఊపు మీద ఉన్న ఈ సమయంలో ఆమె ఎమ్మెస్ సుబ్బలక్ష్మి పాత్రను చేస్తే ఖచ్చితంగా అది ప్రాజెక్టుకు ఉపయోగపడే అంశమే! అయితే రుక్మిణీ వసంత్ ఎమ్మెస్ సుబ్బులకి ēగా నటించబోతోందనే విషయాన్ని ఇంకా అధికారికంగా మేకర్స్ ప్రకటించలేదు.



# చీన్ టపాక్ డుం డుం.. సినిమా టైటిల్

## గవిరెడ్డి శ్రీనివాస్ హీరోగా కొత్త చిత్రం

NINADAM CINEMA

చీన్ టపాక్ డుం డుం' అనే వినూత్నమైన టైటిల్‌తో ఓ కొత్త తెలుగు సినిమా ప్రారంభమైంది. 'శుభం' సినిమా, 'కుమారి శ్రీమతి' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న గవిరెడ్డి శ్రీనివాస్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు వినోదాన్ని పంచేలా ఉండనుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమా ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలువురు సినీ ప్రముఖులు హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు నటి సమంత క్లాప్ కొట్టగా, దర్శకుడు గోపిచంద్ మలినేని తొలి షాట్‌ను డైరెక్ట్ చేశారు. మల్లిడి వశిష్ట కెమెరా ఆన్ చేయగా, నందిని రెడ్డి, బీవీఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందించి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇది ఆయనకు నిర్మాతగా తొలి సినిమా కావడం విశేషం. సినిమాకు వై.ఎన్ లోహిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తుండగా, దువ్వాడ మాధురి ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, ఆర్ట్ డైరెక్టర్‌గా ఏ.ఎస్. ప్రకాష్ పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలను సెంథిల్ కుమార్ నిర్వహిస్తున్నారు. సంగీతాన్ని పీఆర్ మ్యూజిక అందిస్తుండగా, పాటలను తిరుపతి జావానా రాస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను దివ్య తేజస్వి, విక్రమ్ కుమార్ కె, నాగ్ ట్రైల్‌బ్లేజర్, ఏకలవ్య కలిసి సిద్ధం చేశారు. ఇప్పటికే నర్సీపట్నం, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఆగస్టు నెలలో సినిమాను విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. వినోదభరితమైన కథ, నవ్వులు పంచే సన్నివేశాలతో 'చీన్ టపాక డుం డుం' ప్రేక్షకులను అలరించనుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.



కాగా, దువ్వాడ మాధురి ప్రయాణం ఎప్పుడూ చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. క్లాసికల్ డ్యాన్సర్‌గా, బిజినెస్ ఉమెన్‌గా గుర్తింపు పొందిన ఆమె, వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో ఉన్న సంబంధం కారణంగా విస్తృతంగా వార్తల్లో నిలిచారు.

# జూన్ 25న పెద్ది విడుదల ఖాయం

## దర్శకుడు సానా బుచ్చిబాబు వెల్లడి



రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం విడుదలపై క్లారిటీ వచ్చింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఫైనల్‌గా జూన్ 25న విడుదల కానుందని రెండ్రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే! అయితే దీనిపై దర్శకుడు సాన బుచ్చిబాబు క్లారిటీ ఇచ్చారు. ధనుష్ హీరోగా నటించిన 'కర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. అక్కడ 'పెద్ది రిలీజ్ ఎపఠేడు అని అభిమానులు గోల చేయగా బుచ్చి విడుదల తేదిని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 25 సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దీంతో అభిమానులు కాస్త ఊరట చెందారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో క్రీడా నేపథ్యంలో సాగే చిత్రమిది. ఇందులో చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు దుమ్ము లేపేశాయి. త్వరలో ఓ డ్యూయెట్ రానుంది. ఆ తర్వాత శ్రుతీహాసన్, రామ్‌చరణ్‌పై చిత్రీకరిస్తున్న ప్రత్యేక గీతాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. షఉటింగ్ ఆలస్య, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమయం సరిపోకపోవడం వల్ల విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే.



### ధనుష్‌తో మరోమారు

# వెంకీ అట్లూరి జత

తమిళ నటుడు ధనుష్‌తో 'సార్' సినిమా తీసి విజయం అందుకున్నారు తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధం బలపడింది. ధనుష్ నటించిన ఏ సినిమా తెలుగులో విడుదలైనా వెంకీ అట్లూరి ప్రమోషన్స్‌లో భాగమవుతున్నారు. 'సార్' కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని చాలాకాలంగా టాక నడుస్తోంది. ఈ రూమర్స్ నిజమేనని స్పష్టమైంది. హైదరాబాద్‌లో జరిగిన 'కర' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెంకీ అట్లూరి గెస్ట్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనుష్ వెంకీని ఉద్దేశించి మాట్లాడుతూ 'చివరి నిమిషంలో పిలిచినా వచ్చినందుకు థ్యాంక్స్. మీరు నాకు బ్రదర్‌లాంటివారు. 'సార్' లాంటి మంచి చిత్రాన్ని నాకు ఇచ్చారు. 'సార్' తర్వాత మీరో కథ నెరేట్ చేసి.. అదృశ్యమయ్యారు. ఆ కథను సంపూర్ణంగా తీసుకురండి. సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నా. మీ సక్సెస్‌కు చాలా ఆనందిస్తున్నా. మీ గత చిత్రం 'లక్కీ భాస్కర్' చాలా నచ్చింది. మీ రాబోయే సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' కు కూడా శుభాకాంక్షలు' అని అన్నారు. ధనుష్ నటించిన 'కర' సినిమా ఈ నెల 30న విడుదల కానుంది.

# శరవేగంగా కల్కి-2 షూటింగ్

## తమిళ నటుడు శింబు కూడా చేరినట్లు ప్రచారం



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పురాణాల ఆధారంగా భవిష్యత్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇపఠేడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'ను మరింత భారీ స్థాయిలో తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. కథను మరింత లోతుగా, భావోద్వేగపూర్వకంగా తీర్చిదిద్దేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. మొదటి భాగంలో చూపించిన ప్రపంచాన్ని విస్తరించి, కొత్త పాత్రలు, ఆసక్తికరమైన మలుపులతో సీక్వెల్‌ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ సీక్వెల్‌లో ఒక పవర్‌ఫుల్ స్పెషల్ పాత్ర ఉండబోతుందని, అది క్లైమాక్స్‌లో కీలకంగా మారుతుందని టాక. ఆ పాత్ర కోసం తమిళ స్టార్ హీరో శింబును సంప్రదించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఈ సినిమాలో నటిస్తే తమిళ మార్కెట్‌లో సినిమాకు మరింత బలం చేకూరే అవకాశముందని అంటున్నారు. మొదటి భాగం చివర్లో ప్రభాస్ పాత్రను కర్ణుడిగా చూపిస్తూ మేకర్స్ ఇచ్చిన ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. దీంతో సీక్వెల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈసారి కథ ప్రధానంగా కర్ణుడి గతం, అతని గాథ, తిరిగి రావడం వంటి అంశాలపై నడుస్తుందని సమాచారం. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ ఇప్పటికే షఉటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆయన మళ్లీ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787